


తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



## వరంగల్ సమగ్రాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి



# ప్రత్యేక దృష్టి

- విద్య, వైద్యం రెండు కళ్ళు
- పేదలకు పెద్దదిక్కుగా ఎంజీఎం ఆసుపత్రి..
- వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలి..
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు...
- గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో కాలయాపన చేసింది...
- జర్నలిస్టులకు తప్పకుండా ఇండ్ల స్థలాలు అందిస్తాం...
- నాలాలపై అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు...
- అక్టోబర్ రెండవ తేదీన కళాక్షేత్రం ప్రారంభం...
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం, పోచమ్మ కుంట మోడల్ గ్రేవీ యార్డ్, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, రీజినల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణ, నాలాల ఆక్రమణలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, వాటి పురోగతి, నిధుల కేటాయింపు, డంపింగ్ యార్డ్, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు, ఓ ఆర్ ఆర్ పనులు, కాజీపేట ఆర్ఓబి, తదితర అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, మున్సిపల్, సాగునీటి పారుదల, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** వరంగల్ ఓ సిటీ ఎదురుగా గల ఐ డి ఓ సి మైదానంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిహాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ

## సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ కౌంట్ సెంటర్ ప్రారంభం



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ఎంజీఎం ఆసుపత్రిలో 41 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ కౌంట్ మెషిన్ను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆసుపత్రిలోని పలు విభాగాలైన అవుట్ పేషంట్, ఆరోగ్యశ్రీ వర్డ్, క్యాజువాలిటీ విభాగాలకు సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడి అందిస్తున్న వైద్యం పట్ల ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంటశాలను సందర్శించి రోగుల కొరకు తయారు చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎస్ డి పి మెషీన్ ఏర్పాటు వల్ల ప్రాణాంతకరమైన డెంగ్యూ వ్యాధి వల్ల రక్తంలో ప్లేట్లెట్ల చికిత్స కొరకు సామాన్య ప్రజలు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. సింగిల్ డోనర్ ప్లేట్లెట్

# వరంగల్ సమగ్రాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

(మొదటి తరువాయి) పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండో పెద్ద నగరమైన వరంగల్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, అందుకే తనను ఈ జిల్లాకు ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించారని అన్నారు. అందుకే వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎడ్యుకేషన్, హెల్త్ అనేవి రెండు కళ్ళలాంటివని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం తో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించినట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటికి నిధులను కేటాయిస్తామన్నారు. పేదలకు పెద్దదిక్కుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఉందని ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ఉన్న జిల్లాలు , చత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి వైద్య సేవల కోసం నిరుపేదలు వస్తుంటారని, అలాంటి ఆసుపత్రిలో మందుల కొరత అనేది సహించలేనిదని అన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో మందుల కొరత రాకుండా చూసుకోవడంలో అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్య వైద్యంపై ఎమ్మెల్యేలు తరచుగా పర్యటించాలన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. అధికారులు సమన్వయంతో కృషి చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునని అన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో ఫిర్యాదులను స్వీకరించి వాటికి సంబంధించిన నివేదికను అందించాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముప్పు నుండి ప్రజలను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపాడినందుకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కాలయాపన చేసిందని పేర్కొన్నారు. అలా కాకుండా అర్హులైన వారి జాబితాను ఆయా కమిటీలు అందిస్తే ఇంటి స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటి స్థలాల విషయంలో ఆయా యూనియన్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో ఒకసారి సమావేశమై చర్చించాలన్నారు. ఇటీవలనే హైదరాబాదులో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు. నాలాలపై ఎలాంటి నిర్మాణాలు ఉన్న ఉపేక్షించవద్దని, ఎంతటి వారు ఉన్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాలాలపై నిరుపేదలు ఉన్నట్లయితే వారికి సరైన చోట నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే తీసుకుంటుందని, ఎంత పెద్ద వాళ్ళు తీసుకున్న ప్రభుత్వం ఊరుకోదన్నారు. కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు



ఏవైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవం కోసం వచ్చే నెల రెండవ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఉండనుందని పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం సంబంధించిన వివిధ అంశాలపై ఆర్ అండ్ బి మంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ఇంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు డంపింగ్ యార్డ్ సమస్య ప్రస్తావనకు వచ్చిందని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం మరిన్ని నిధులను కేటాయించాలని అన్నారు. స్మార్ట్ సిటీ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. నాలాల ఆక్రమణ తొలగింపు విషయంలో కార్పొరేషన్కు అనేక ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూ, సాగునీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సహకారం అందిస్తే నాలాల విస్తరణ పనులను పూర్తి చేయవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. వరంగల్ లో అనేక పురాతన ఆలయాలు నెలవై ఉన్నాయని, వాటి పునరుద్ధరణ పనులను పూర్తి చేసినట్లయితే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా వరంగల్ నిలుస్తుందన్నారు. కేంద్రం నుండి వరంగల్ అభివృద్ధికి నిధులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్కు స్థలాలు చాలా చోట్ల కబ్జాకు గురయ్యాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విలువైన పార్కు స్థలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ ఎంజీఎం అభివృద్ధికి, వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. ఆయా జిల్లాలకు సంబంధించిన, గ్రేటర్ వరంగల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్, కుడా అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన
# మంత్రి పొంగులేటి

(మొదటి తరువాయి) ప్రజనుద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు. ఈ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కే ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి,డిసిపి రవీందర్, ప్రజాప్రతినిధులు, అధికారులు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ , పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



తరంగాలు ప్రతినిధి వరంగల్:హన్మకొండ టిటిడి జంక్షన్ వద్ద బల్దియా ఆధ్వర్యంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన జంక్షన్ ను రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి రాష్ట్ర రెవిన్యూ సమాచార పౌర సంబంధాల గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య డా సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, కమీషనర్ డా అశ్విని తానాజీ వాకడే కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ కౌంట్ సెంటర్ ప్రారంభం

(మొదటి తరువాయి) సేకరించేందుకు ప్రైవేట్ ఆసుపత్రిలో 12 వేల రూపాయలు కట్ చేయాల్సి ఉంటుందని కానీ ఎం జె మాసపత్రిలో ఉచితంగా ఈ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో గల పి ఎం ఎస్ ఎస్ వై ఆసుపత్రిలో 14 పడకలకు అప్గ్రేడ్ చేసి పీఎంఎస్ఎస్ వై లో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్ను మంత్రులు పొంగిలేటి, కొండ సురేఖ ప్రారంభించారు. అదనంగా 10 డయాలసిస్ పడకల యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ మెడికల్ కళాశాలలో 3 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అంతర్గత రోడ్ల పనులను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో పిల్లల తల్లిదండ్రులతో కల్పిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు







కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మునిసిపల్ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజి వాకాడే, కార్పోరేటర్ వేముల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, ఎంజీఎం సూపరింటెండెంట్ మురళి, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్ డా.సత్య శారద





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ప్రజా పాలన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చరిత్ర లో సెప్టెంబర్ 17 ,1948 కి ఒక విశిష్టత ఉందని, తెలియజేస్తూ మన తెలంగాణా రాష్ట్రాన్ని భారత దేశంలో అంతర్భాగంగా మారిందని ఈ రోజుకు అంతటి ప్రాముఖ్యత ఉందని ,ఆ రోజున ప్రత్యేకంగా ప్రజాపాలన దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,జిల్లా కలెక్టరేట్ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫార్మసి బ్బందిపై ఎంపీ ఆగ్రహం....
నిరుపేదల ప్రజల ఆరోగ్యానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం....
ఎంజీఎం ఆస్పత్రిలో ఫార్మసీ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ డా. కడియం కావ్య....



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఫార్మసీ విభాగాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎంజీఎం ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ ఓ రోగి బంధువు తనకు మందులు ఇవ్వడం లేదన్న విషయాన్ని మంత్రులు, ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రోగిని తీసుకుని నేరుగా ఎంజీఎం ఆస్పత్రిలోని ఫార్మసీ కేంద్రానికి చెరుకుని పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయో ఎంపీ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలను సేకరించారు. స్వతహాగా డాక్టర్ అవ్వడం వలన క్షుణంగా మెడిసిన్స్ గురించి, సీడిఎస్ నుండి రావలసిన మందుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దాదాపు మూడు నెలలుగా మెడిసిన్స్ అందుబాటులో లేకపోయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫార్మసీ సిబ్బందిపై ఎంపి డాక్టర్ కడియం కావ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిలో కనీసం పెయిన్ కిల్లర్స్ కూడా అందుబాటులో లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. మందులు అందుబాటులో లేవు అంటూ బయటకు రాయడం సరికాదని, మరోసారి ఇలాంటి తప్పులు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం విషయాన్ని ఎంపీ డా. కడియం కావ్య మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీ డా.కడియం కావ్య అందించిన వివరాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైద్య అధికారులను మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు అందాల్సిన విద్యా, వైద్యం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# జాతీయ గీతాన్ని ఆలపించని ఎమ్మెల్యే రాజీనామా చేయాలి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట.** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో సహా కాంగ్రెస్ నాయకులు జాతీయ గీతాన్ని అవమానపరిచారని, స్వాతంత్రం తెచ్చిన పార్టీ మాది అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీసం జాతీయ గీతాన్ని ఆలపించకపోవడం సిగ్గుచేటు అని వారు జాతీయ గీతాన్ని అవమానపరిచారు కాబట్టి ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు కోల్పోయారని వెంటనే తన పదవికి రాజీనామా చేసి తప్పుకుని జాతీయ గీతానికి చేసిన అవమానానికి క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ ఇచ్చామని భారతదేశానికి స్వాతంత్రం తెచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని భారత జాతీయ గీతానికి చేసిన అవమానానికి బెషరతుగా ప్రజలను క్షమాపణలు కోరాలని,కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే నైతిక హక్కు కూడా లేదని ఇప్పటికైనా వారు ప్రజలకు మేము ఏమి చేయలేదని గుర్తు తెచ్చుకోవాలని, గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు హితువు పలికారు

# లిరికార్డ్ ధర పలికిన ఆర్యవైశ్య సంఘం లడ్డూ ధర



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** ఆర్యవైశ్య సంఘం హాలులో కొలువై పూజలందుకున్న గణనాయకుని లడ్డూ వేలం పాటలో జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం పట్టణశాఖ అధ్యక్షులు అంచూరి యుగంధర్ -కమల దంపతులు1,53,000 వెచ్చించి లడ్డూను దక్కించుకున్నారు.గతంలో 70 వేలు పలుకగా, ఈ సారి జరిగిన వేలంలో పలువురు భక్తులు పోటీ పడ్డారు. చివరికి లడ్డూను అంచూరి యుగంధర్ దంపతులు 1,53వేల తో కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె సోమన్న తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండలం కేంద్రం లోని ఉప్పుగల్ గ్రామంలో ఇటీవల రైలు ప్రమాదంలో కొడారి రాజ్ కుమార్ మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి శాసనసభ్యులు కడియం శ్రీహరి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలఎల్లన్న, మావిచి ఎంపీపీ అడపాక సుదర్శన్ వైస్ ఎంపీపీ కొడాలి కనకయ్య,వారితో పాటుగా జిల్లా నాయకులు భానోత్ రాజేష్నాయక్,రమేష్, పెద్ది రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అశోక్, సాంబారాజు నాయకులు అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ఉన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిపాలన దినోత్సవం



**తరంగాలు ప్రతినిధి:జఫర్గడ్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండా ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ఎగరవేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1947 లో భారతదేశం మొత్తానికి స్వాతంత్రం సిద్ధించిన గాని హైదరాబాదు సంస్థానానికి భారతదేశంలో విలీనం చేయకపోవడం వల్ల సాయుధ దళాల తిరుగుబాటుతో 1948 లో సెప్టెంబర్ 17న పోలీస్ చర్య ద్వారా భారత దేశంలో విలీనం చేయడం జరిగింది. ఈ రోజునే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించడం చాలా అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట





### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**మహిళా సంక్షేమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో (డిఆర్డిఏ) జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో కావేరి గ్రామైక్య సంఘం వారి ఆర్థిక సహకారంతో మణికంఠ సంఘం సభ్యులు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మూడు లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఇందిరా మొబైల్ క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మహిళా శక్తి పథకాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతితో పాటు సాధికార సాధించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో డిఆర్డిఎ-సెర్ప్ ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని, ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా తీర్చిదిద్దడం అభినందనీయమని సెర్ప్ ఉద్యోగుల పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ఏపిఎం వేణు, సీసీ గోలి కొమురయ్య, గ్రామ, మండల సమైక్య ప్రతినిధులు అరుణ, సునీత, స్వప్న,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివో ఏలు తక్కలపల్లి శోభ, కత్తి స్రవంతి, పద్మా, రమా, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల చరిత్రకు మతం

# రంగు పూస్తే మాసిపోదు




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్** :వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంసిపిఐ(యు)ఆధ్వర్యంలో మంగళవారం అదాలత్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద క్రోవ్వత్తుల ప్రదర్శన చేయడం జరిగింది.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం సి పి ఐ యు హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన ప్రపంచం గర్వించదగ్గ పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. నాటి హైదరాబాద్ స్టేట్ నిజాం సర్కార్ ఆగడాలను ఎండగడుతూ గ్రామాలలోని పటేల్ పట్వారి జాగిర్ధర్ జమీందారులకు వ్యతిరేకంగా ఒడిసెలు చేతబట్టి ప్రజలు తిరుగుబాటు పోరాటాన్ని చేశారని ఈ పోరాటానికి నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం భీమిరెడ్డి, నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్,లక్ష్మక్క, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల కమలమ్మ, మల్లు స్వరాజ్యం లాంటి యోధులు పోరాడారని తెలియజేశారు. వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి నిజాం పాలనకు గోరి కట్టడానికి కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా తిరుగుబాటుతో భూస్వాముల భూములను 10 లక్షల ఎకరాలను ప్రజల పంపిణీ చేయబడ్డదని 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా పరిపాలన చేయబడ్డాయని ఈ మహాతర పోరాటంలో 4,000 మంది అమరులు వీరమరణం పొందాలని గుర్తు చేశారు. 19 46 నుండి 1951 వరకు జరిగిన ఈ పోరాట ఘట్టాలు చరిత్రలో లిఖించదగ్గదని గుర్తు చేశారు. పోరాటంతో సంబంధం లేని వారు ఈరోజు ప్రజా పోరాటానికి మతం రంగు పూస్తున్నారని ప్రజల చరిత్రకు మతం రంగు పూస్తే అది మాసిపోదని హెచ్చరించారు. ఈరోజు దశాబ్దాల తెలంగాణలో పరిపాలన చేస్తున్న పాలక దోపిడి వర్గ పార్టీలు ప్రజలను మోసం చేయడానికి అనేక కుల మత ప్రాంతీయ అసమానతలను రేపుతున్నాయని వాటి ఎడల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారిని ప్రశ్నించాలని అన్నారు. నేటికి రాష్ట్రంలో సాగు భూమిలేని వ్యవసాయ కూలీలు ఇళ్ల స్థలాలు నిరుపేదలు లక్షల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వ భూములు వారికి పంచాలని ప్రభుత్వ భూములను వేలం వేయుట కార్పొరేట్ విదేశీ పెట్టుబడులకు దార దత్తం చేయుట లాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు చేస్తే ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో ప్రజా పోరాటాల ప్రతిఘటన ను ప్రభుత్వాలు చావి చూడవలసి ఉంటుందని హెచ్చరించారు. నాటి పోరాట స్పూర్తితో తెలంగాణలో స్వేచ్ఛ హక్కుల కోసం మరింత పోరాడుతామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాసరావు, కూతురు ఇంద్రా రెడ్డి పార్టీ సభ్యులు మట్టేడ మొగిలి ఇసం రాజీ రెడ్డి, ఇల్లందుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛత హి సేవ-24 పక్షోత్సవాలను

# విజయవంతం చేయాలి

### వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట** :ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛత భారత్ మిషన్ గ్రామీణ్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛత హి సేవ-24 పక్షోత్సవాలను మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని ఉప్పరలపల్లి ప్రత్యేక అధికారి,వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమంలో ఆమె పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హి సేవ-24 ల ప్రతిజ్ఞ తో పాటు పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞలు చేశారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీసీ గోలి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి సహజ,వివో ప్రతినిధులు కట్ట రజిత, దాడి భవాని, అంగన్వాడి ఆశ కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత మరిచి రాజీవ్ గాంధీ విగ్రహంపై

# రాజకీయం చేస్తారా ?

**తరంగాలు ప్రతినిధి: వరంగల్:**రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో తరలిస్తామన్న కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ మండిపడ్డార.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తల్లి సోనియా గాంధీ క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. దానికి గౌరవ సూచికంగా మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ సమేతంగా సోనియా ఇంటికి వెళ్లి నాడు ఆశీర్వాదం తీసుకుని కృతజ్ఞత మరిచి నేడు రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తామంటారా ? ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తే అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా ? రాజీవ్ గాంధీ కుటుంబం వల్లే నేడు సీఎం కేసీఆర్, కేటీఆర్ ,హరీష్ రావు కవిత పదవులు అనుభవిస్తున్న విషయం గుర్తించుకోవాలన్నారు. చేసిన మేలు మరిచి రాజీవ్ గాంధీ విగ్రహం విషయంలో రాజకీయం చేస్తే ప్రజలు ఎదురు తిరగడం ఖాయమని అదే జరిగితే కెసిఆర్ ఫామ్ హౌస్ కూలడం ఖాయమని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు

# బిజెపికి మాట్లాడే నైతిక హక్కు లేదు

### మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పై బిజెపికి మాట్లాడే నైతిక హక్కు లేదని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిధ పోరాటం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించాయని,తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాలకులు వక్రీకరిస్తున్నారని అన్నారు.సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని, తెలంగాణ విలీన దినోత్సవం పై గతంలో కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ,బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడినాయని విమర్శించారు.ఈ సెప్టెంబర్ 17 ను విమోచన దినోత్సవం పేరిట బిజెపి చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్య పెట్టేందుకని నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్ర ఏమాత్రం లేదన్నారు. తెలంగాణ పోరాటాన్ని హిందూ,ముస్లిం మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించే ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తుందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర సమరయోధులు అని గుర్తు చేశారు.ట్యాంక్ బండపై సాయుధ పోరాట యోధుల విగ్రహాలను పెడతామని, తెలంగాణసాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేరుస్తామని చెప్పిన గత బిఆర్ఎస్, బీజేపి ప్రభుత్వాలు ఎందుకు చేయలేదని విమర్శించారు.సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అని జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలని, ప్రభుత్వం నిర్ణయించడాన్ని హర్షిస్తున్నామని అన్నారు.ప్రజలను పీడించిన దొరలు దేశ్ ముఖ్ లకు నైజాం పాలకుల అండగా ఉండటంవలనే నైజాం సర్కార్ పై సాయిధ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది అన్నారు. 10 లక్షల ఎకరాల భూమినీ పంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు.నాటి పోరాటంలో దొడ్డి కొమరం షేక్ బందగి ఐలమ్మ మొదలుకొని అనేక మంది అమరులయ్యారని నేడు తెలంగాణ గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్లుఉన్నాయని అన్నారు. 1948లో సెప్టెంబర్ 17నిజాం నవాబుకు ముక్తి పలికి ఈ ప్రాంతానికి స్వాతంత్రం వచ్చిన రోజని ఆయన అన్నారు.ఈ ప్రాంతంలో ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా భూస్వాముల ఆగడాలను భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నిర్మూలన కోసం భూస్వాములకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిందని ఆయన అన్నారు.